**Eenadu**

# 494 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన

**ఈనాడు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు కమ్యూనికేషన్స్ విభాగంలో 494 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి ఏపీ పోలీసు నియామక మండలి శనివారం ప్రకటన జారీ చేసింది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించి అందులో ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే తుది రాత పరీక్ష నిర్వహిస్తారు. వీటికి ఎలాంటి ప్రాథమిక పరీక్ష ఉండదు. అర్హులైన అభ్యర్థులు recruitment.appolice.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ పోలీసు నియామక మండలి ఛైర్మన్ అతుల్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు మొదటి వారంలో శారీరక దారుఢ్య పరీక్షలను విజయవాడ లేదా గుంటూరు నగరాల్లో నిర్వహించనున్నారు.

## ప్రకటన ముఖ్యాంశాలు..

- ★ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం: 07.09.2016 ఉదయం 10 గంటల నుంచి
- ★ దరఖాస్తుల స్వీకరణ తుది గడువు: 01.10.2016 సాయంత్రం 5 గంటల వరకూ
- ★ వయోపరిమితి: 18-22 సంవత్సరాల మధ్య (2016 జులై ఒకటో తేదీ నాటికి)
- ★ విద్యార్హతలు: పదో తరగతితో పాటు ఐటీఐ (ఎలక్ట్రానిక్ మెకానిక్, ఐటీ, ఎలక్ట్రానిక్ సిస్టమ్ మెయింటెనెన్స్, కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, మెకానిక్ కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో ఏదో ఒకటి చేసి ఉండాలి). లేదా ఇంటర్ (ఎంపీసీ) చదివి ఉండాలి. ఈఈటీ, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ వంటి వృత్తి విద్యాకోర్సుల్లో ఇంటర్ పూర్తి చేసి ఉండాలి.
- ★ శారీరక దారుఢ్య పరీక్షల్లో భాగంగా పురుషులు అయితే 10 నిమిషాలు అంతకంటే తక్కువ సమయంలో, మహిళలు అయితే 12.30 నిమిషాల్లో ఒక మైలు పరుగు పందెంను పూర్తి చేయాలి.
- ★ సాంకేతిక అంశాలపైన 200 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. ఒకే పేపరు మూడు గంటల పాటు ఉంటుంది.